# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

**సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మంత్రి సమావేశం**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఈనెల 30వ తేదిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆసిఫాబాద్ పర్యటనను విజయవంతం చేయాలని, సీఎం పాల్గొనే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో ఈ నెల 30న సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమఆవేశంలో మంత్రి అల్లోల పాల్గొన్నారు. సభ స్థలం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలన్నారు.



2లో...

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి




# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 27, జూన్ 2023 8 పేజీలు






వివరాలు 2 లో..

# పాఠశాల ముందే బెల్ట్‌షాప్

నామమాత్రపు తనిఖీలు

**మామూళ్ల మత్తులో అధికారులు**

*బోథ్, ప్రభాతవార్త:*

మండలాల నుంచి గ్రామాల వరకు పదుల సంఖ్యలో బెల్ట్‌షాపులు వెలుస్తున్నాయి. కొన్ని మందు దుకాణాలు పాఠశాలల ముందు వెలుస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోని పాఠశాల బృందాలు ఇటు కనిపెంచిన తల్లిదండ్రులు ఇక విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతే మాకేంటి అని చోద్యం చూస్తూ వ్యవహరిస్తున్నారు అధికారులు. బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణం ముందే బెల్ట్‌షాపు వెలిసింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం... చేయాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

వివరాలు 7 లో..



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

: జిల్లాలో ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో విజయవంతం చేసే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా సమీకృత జిల్లా వాఖ కార్యాలయ భవన సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవం, కుమ్రం భీం, కోట్నాక భీమ్‌రావుల విగ్రహాల ఆవిష్కరణ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ఉన్నందున శాఖల అధికారులు సమన్వయంతో పర్యటన విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని తెలిపారు.

2లో...

# యువతను నిర్వీర్యం చేస్తున్న వ్యసనాలు



**-జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు**
**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల కలెక్టరేట్ సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామల దేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్యతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు.

# భూ తగాదాలతో ఇద్దరి మృతి



2 లో..

**ముగ్గురి పరిస్థితి విషమం...**
**-అందుకే ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం బాధాకరం**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*




# పాఠశాల ముందే బెల్ట్‌షాపు

*బోథ్, ప్రభాతవార్త:*

**మొదటి పేజి తరువాయి :** మండలాల నుంచి గ్రామాల వరకు పదుల సంఖ్యలో బెల్ట్‌షాపులు వెలుస్తున్నాయి. కొన్ని మందు దుకాణాలు పాఠశాలల ముందు వెలు స్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోని పాఠశాల బృందాలు ఇటు కనిపెంచిన తల్లిదండ్రులు ఇక విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతే మాకేంటి అని చోద్యం చూస్తూ వ్యవహరిస్తున్నారు అధికారులు. బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణం ముందే బెల్ట్‌షాపు వెలిసింది. చదువుకునే విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. దీంతో చదువుకునే విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పాడే అవకాశం ఎక్కువ. కాగా పాఠశాల క్రీడా ప్రాంగణం ముందే బెల్ట్‌షాపు ఉన్నందున మద్యం ప్రియులు మద్యం సేవించి క్రీడా ప్రాంగణంలో తిరిగే ఆకతాయిలు ఉంటారు. విద్యార్థులు సైతం లేని ఆలోచనలకు గురి చేసే అవకాశం ఎక్కువ. గ్రామాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసేలా ఉన్నా ఈ బెల్ట్‌షాపులను



మూయించే విధంగా చూడాలి. ఒకప్పుడు పర్మిట్ ఉన్న వైన్స్ షాపుల సైతం గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా ఊరు చివరన ఉండేవి. ఇప్పుడు అలాంటివి ఏమి లేవు. ఇవే కాక చిన్న చిన్న పల్లెటూర్ల నుంచి పట్టణాల వరకు వాడవాడనా బెల్ట్‌షాపులు వెలుస్తున్నాయి. ఇలా ఇష్టా రాజ్యాంగ ఎక్కడ పడితే అక్కడ మద్యం షాపులు నడిపిస్తున్న ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేలా మర్లపల్లి ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణం ముందు వెలసిన బెల్ట్‌షాపును మూయించి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తోడ్పడాలి అని పది రోజుల కిందట ప్రముఖ వార్త దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఆయన ఇప్పటి వరకు సంబంధిత అధికారుల స్పందన ఏమాత్రం కనిపించడం లేదు. ఇప్పటి వరకు పాఠశాల ముందు వెలిసిన బెల్ట్‌షాపు ముయించే విధంగా నిర్ణయాలు తీసుకున్నట్లు ఇప్పటి వరకు దాఖలు లేవు. దీంతో అధికారులకు ముడుపులు ముట్టినట్లు ఉన్నాయని, మర్లపల్లి గ్రామస్తుల్లో నడుస్తున్న హాట్ టాపిక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం నూతన క్రీడ ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. బంగారు తెలంగాణలో ఇలాంటి వాతావరణం. చోటు చేసుకున్న అధికారులు గ్రామ ప్రథమపౌరులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో వారి వాట ఎంత అని ప్రజలు నిర్వీర్యపోతున్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త*



**మొదటి పేజి తరువాయి :**జిల్లాలో ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో విజయ వంతం చేసే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా సమీకృత జిల్లా వాఖ కార్యాలయ భవన సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవం, కుమ్రం భీం, కోట్నాక భీమ్‌రావుల విగ్రహాల ఆవిష్కరణ, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ఉన్నందున శాఖల అధికారులు సమన్వయంతో పర్యటన విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ , వాహనాలను సిద్ధంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు ప్రవేశ పాసులు తీసుకుని జిల్లా అధికారులకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. త్రాగునీరు సిద్ధంగా ఉండాలని, ప్రముఖులకు స్వాతలం పనికే అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రముఖులకు కేటాయించిన గదులతో అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఉన్నతాధికారులు రానున్నందున అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు రానున్నందున అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్లను చేపట్టాలని, ఎస్‌పిఎంలో విశ్రాంత గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోడు పట్టాల పంపిణి కార్యక్రమం ప్రారంభిస్తారని, జిల్లాలో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల వారిగా ఆరుగురు చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మీడియా పాసులు, ప్రోటోకాల్, ఆహ్వాన పత్రికల పంపిణి కార్యక్రమాలను నిర్వమించాలని, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పూలాలంకరణ ఏర్పాట్లపై ఉద్యానవ శాఖ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ భవనాన్ని పూలతో, విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వాహన శ్రేణి, ఇతర వాహనాలు ఏర్పాట్లపై అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :**ఈనెల 30వ తేదిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆసిఫాబాద్ పర్యటనను విజయవంతం చేయాలని, సీఎం పాల్గొనే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో ఈ నెల 30న సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమఆవేశంలో మంత్రి అల్లోల పాల్గొన్నారు. సభ స్థలం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. భారీ బహిరంగ సభకు ప్రజలు బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా చూడఆలని నాయకులకు సూచించారు. ఇక్కడ ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమీకృత జిల్లా కారత్యాలయాల సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయంతో పాటు బీఆర్‌ఎస్ జల్లా పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. లాంఛనంగా పోడు పట్టాలను సీఎం పంపిణీ చేస్తారని, అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.

## భూ తగాదాలతో ఇద్దరి మృతి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*



**మొదటి పేజి తరువాయి :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు సోమవారం మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇరు కుటుంబాల మధ్య తగాదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఒక వర్గానికి చెందిన వారు చేనులో పనిచేస్తున్నారని తెలుసుకున్న మరో వర్గం వారు చేను దగ్గరికి రావడంతో ఇరు వర్గాలు కత్తులు, గొడ్డల్లతో దాడి చేసుకున్నారు. దీంతో నర్సయ్య, బక్కమ్మ అక్కడికక్కడే చనిపోయారు. ఇరు వర్గాలలకు చెందిన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి భూ తగాదాలు ఈ గొడవలకు కారణమని తెలిపారు.



గొడవకు పాల్పడ్డ ఇరు వర్గాలు ఒక్కటే కుటుంబానకి (పాలివాల్లు) చెందిన వారని ఆయన తెలిపారు. జక్కులపల్లి గ్రామంలో ఎలాంటి వాంతి భద్రతల సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ సురేష్ తెలియజేశారు. సంఘటన స్థలాన్ని రెబ్బెన సిఐ నరేందర్, రెబ్బెన ఎస్ఐ భూమేష్ సందర్శించారు. కేసు నమోదు చేసుకొని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

## యువతను నిర్వీర్యం
# చేస్తున్న వ్యసనాలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి** జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల కలెక్టరేట్ సమావేశం మందిరంలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామల దేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్యతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన పై



సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రామలు నిర్వహించాలని, పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని విద్యా సంస్థలు, గ్రామాలు, పురపాలక సంఘాలు, మండలాలు, జిల్లా స్థాయిలో ప్రజలందరికి తెలిసే విధంగా గోడ ప్రతులను ప్రదర్శించాలని తెలిపారు. పోలీసు, ఆబ్కారి మద్యపాన నిషేధిత శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రవాణ, విక్రయం, వినియోగం పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, జిల్లాలో పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు కటిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా కళాశాల స్థాయిలోనే యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు పండించిన రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ జర్నలిస్ట్ అజయ్ ముదిరాజ్ కిడ్నాప్ వ్యవహారంపై పూర్తి విచారణ చేపట్టాలి

- ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే పార్టీ నుంచి భర్తరఫ్ చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : తెలంగాణ శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీ జర్నలిస్ట్ అయిన అజయ్ జర్నలిస్ట్ కిడ్నాప్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా జర్నలిస్ట్ అని చూడకుండా పాడి కౌశిక్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు తిడుతూ, పిడిగుద్దులు గుద్దారని దీని వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, పూర్తి స్థాయి విచారణ జరిపించి పాడికౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌పై కూడా కించ పరిచేవిధంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడని గుర్తుచేశారు. కౌశిక్‌రెడ్డిపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడు తామని హెచ్చరించారు. ఇటువంటి వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని, ప్రజల సమస్యలు పరిష్కరించాల్సి ందిపోయి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన కౌశిక్‌రెడ్డిని వెంటనే పార్టీ నుంచి భర్తరఫ్ చేయాలన్నారు.



# శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఇటీవల శ్రీహరిరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. సోమవారం రోజు మామడ మండలం గాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శ్రీహరిరావు సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని స్పష్టంచేశారు. అనంతరం దాదాపు 50 మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి పార్టీ కండువాలు వేశారు. ఈ కార్య క్రమంలో గాయిల పెల్లి గ్రామం, మామడ మండలం బీఆర్ఎస్ నాయకులు రామారావు మాజీ విటిడిఏ చైర్మెన్, రూప్‌సింగ్ మాజీ వీఎస్ఎస్ చైర్మెన్, బంగి రాథోడ్ మాజీ వార్డుమెంబర్, రాథోడ్ కమల్‌సింగ్, మాజీ వార్డుమెంబర్, అంబాజీ, రాందాస్, డావో లచ్చిరాం జాదవ్, గుగ్లావత్ రాములు, జాదవ్ రవి, రాథోడ్ పింకు, రాథోడ్ మంగ్య, రాథోడ్ ప్రవీణ్, విఠల్, సుదర్శన్, బంగి జాదవ్, దిగంబర్, బాపు జాదవ్, మహేష్, తానాజీ, సురేష్, అంబర్‌సింగ్, అంబాజీ జాదవ్, జాదవ్ గోపి, రవి, మేఘవత్ గోపిచంద్, తదితరులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.



# బీజేపీ అధికారంలోకి రాగానే మంత్రి భూ కబ్జాలను భయటకు తీస్తాం

- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పూటకో మాట, పార్టీ మారారని, ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడం వల్లే పార్టీలో చేరడం జరిగిందని, తాను పార్టీ మారడం పట్టి పుకార్లు అని, పార్టీ మారే ఉద్దేశం తనకు లేదని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నిర్మల్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భూ కబ్జాలను భయటకు తీస్తామన్నారు. సోమవారం రోజు ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ బారాసాకు తొత్తుల మారడంతోనే కాంగ్రెస్ పార్టీని వీడానని, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనకు ఆకర్షితుడై బీజేపీలో చేరడం జరిగిందని, అధిష్టానం ఎలాంటి నిర్ణయాన్ని తీసుకున్నా దానికి కట్టుబడి ఉన్నానని, బీజేపీ కార్యకర్తగా గెలుపుకోసం పనిచేస్తానని అన్నారు. స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించని అసమర్థ నాయకుడని మండిపడ్డారు. స్వప్రయోజనాల కోసం నిర్మల్ జిల్లాకు ముఖ్యమంత్రిని పిలిపించిన మంత్రి కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారని విమర్శించారు. తమకు సంబంధించిన భూములకు రేట్లు రావడానికి జిమ్మిక్కులు చేశారని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ పట్టాలు అందజేస్తామని చెప్పిన మంత్రి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. డబుల్‌బెడ్‌రూమ్ పట్టాల కొరకు పేదలు నిత్యం గొడవలు పడుతున్నారని, మధ్యవర్తుల చేతులలో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ 8 సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క గ్రామంలో కూడా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తికాలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు నిర్మల్ జిల్లా కేంద్రంలో అండర్‌గౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని మాట ఇస్తూ ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రిపై విమర్శించారు. చిన్న వర్షానికే నిర్మల్ పట్టణం ఎందుకు నీట మునుగుతుందో అర్థం కావడం లేదని, నిమ్మ రాజుల పాలనలో వారి అద్భుతమైన ప్రణాళికబద్ధమైన చెరువులు గొలుసుకట్టు చెరువుల నిర్మాణాలతో చుక్క వర్షం నీరు కూడా రోడ్లపై నిలిచేది కాదని గుర్తుచేశారు. స్వలాభం కొరకు కమీషన్ల కొరకు కాంట్రాక్టర్ల కొరకు పట్టణాన్ని నీట ముంచిన ఘనత మంత్రికే దక్కుతుందని విమర్శించారు. గతంలో మంత్రి మాట్లాడిన చికు చికు రైలు ప్రస్తుతం వీడియోలలో వైరల్ అవుతోందని, 8 సంవత్సరాల నుంచి నిర్మల్ జిల్లాలో రైలు మార్గం ఏర్పడుతుందని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని అన్నారు. రైలు మార్గం రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం ఈఎండి కట్టాలని, ఇప్పటి వరకు అలాంటి ప్రయత్నమే చేయలేదని తెలిపారు. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడు జిల్లాకు రైలుమార్గం సుగమమం అయ్యేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ స్టీరింగ్ కేసీఆర్ చేతిలో ఉందని, ఎంఐఎం, రాహుల్‌గాంధీని చేతిలో పెట్టుకుని సూడో సెక్యూలరిజం ఆట ఆడుతున్నారని ఎద్దేవచేశారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడీకి దేశ విదేశాల్లో దక్కిన గౌరవం మరెవరికి దక్కలేదని అన్నారు. ప్రధాని దేశాన్ని సూపర్ దేశంగా మార్చారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు బీజేపీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, సాదం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# పల్సిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కుభీర్, ప్రభాతవార్త : కుభీర్ మండలంలోని పల్సి గ్రామంలో ఎంపిపి నిధుల ద్వారా మంజూరైన 3.50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం ఎంపిపి తూము లక్ష్మీబాయి, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపిపితో పాటు మండల నాయకులు, స్థానిక ఎంపిటిసి కొట్టె రాజమణి హన్మాండ్లు శాలువపూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాముల కవిత రాజేష్, ఎంపిటిసి కొట్టె రాజమణి హన్మాండ్లు, వైస్ ఎంపిపి మొయినొద్దీన్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మాజీ జడ్పిటిసి శంకర్ చౌహాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ రాజన్న, పల్సి తాండ సర్పంచ్ పాండు, ఎంపిటిసి శ్యామ్‌రావు, ఉప సర్పంచ్ దత్తాద్రి, మాజీ ఎంపిటిసి తోకల రాములు, ముత్యపు బాలరాజు, నాయకులు రాములు, సత్యనారాయణ , తోట శేఖర్, నిమ్మ లక్ష్మణ్, సంటెన్న, సుభాష్, ముత్తన్న, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

# సత్తనపల్లిలో బడిబాట కార్యక్రమం

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండలంలోనిఇ సత్తనపల్లి పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమాన్ని ఖానాపూర్ మండలం ఎంపిపి మోహిద్ ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మోహిద్ మాట్లాడుతూ సర్కారు బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలనఉ ప్రైవేటు బడులకు పంపకుండా సర్కారు బడికి పంపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా పనిచేస్తున్నాయన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా మన పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోహిద్, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు గంగాధర్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిర్మల్ బస్‌డిపోలో రక్తదాన శిబిరం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ ఆర్టీసీ బస్‌డిపోలో మంగళవారం రోజు రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని ఆయన అన్నారు. ఈనెల 27న మంగళవారం రోజు ఉదయం 9 గంటలకు రావాలని డిపో మేనేజర్ కోరారు.

# గోరక్షణలో ప్రాణాలు కోల్పోయిన శేఖర్ కుటుంబ సభ్యుల పరామర్శ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కుభీర్ మండలంలోని సాంగ్వీ గ్రామానికి చెందిన రాములు, గంగవ్వల కుమారుడు శేఖర్ ఇటీవల మహారాష్ట్రలోని శివుని ప్రాంతంలో పరమ పవిత్రంగా ఆరాధించబడే గోమాత రక్షణ కొరకు వెళ్లి వాటిని రక్షించే క్రమంలో దుండగులు శేఖర్‌పై అత్యంత కిరాతంగా హతం చేయడం జరిగిందని, వారి కుటుంబ సభ్యులను బీజేపీ నేత రామారావు పాటిల్ సోమవారం పరామర్శించారు. గోమాతకు రక్షణకు వెళ్లి మృతిచెందిన శేఖర్ ఆత్మకు శాంతికలగాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎళ్లవేళలా కష్ట, నష్ట సమయాల్లో తానఉ తోడుగా, అండగా ఉంటానని భరోసా కల్పించారు,. శేఖర్ లాంటి గొప్ప గోరక్షకున్ని కోల్పోవడం తనకు వ్యక్తిగతంగా దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు. కష్ట సమయంలో ఆ దేవుడు అతని కుటుబానికి ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. వీరితోపాటు కుభీర్ మాజీ ఎంపిపి నాగేష్, ప్యాట లక్ష్మణ్, సాయినాథ్, సురేష్, రాజు తదితరులు ఉన్నారు.

# గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు పటిష్టమైన చర్యలు

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

గ్రూప్ -4 పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి జిల్లా అధికారులతో గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 94 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 27వేల 801 మంది అభ్యర్థులను పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం ముఖ్య పర్యవేక్షకులు , లైజన్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగు నీరు, విద్యుత్ సరఫరాతో పాటు అన్ని సదు పాయాలను కల్పించడం జరిగి ం దని తెలిపారు. గ్రూప్-4 పరీక్ష ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్యాడ్జెట్లు, ఇంక్ప్యాడ్, ఫైల్పాడ్ ఇతరత్రా వేటిని అనుమతించడం జరగదని, హాల్టికెట్ పై ఫోటో రాని అభ్యర్థులు 3 పాస్ఫోటో సైజ్ ఫోటో హాల్ టికెట్ పై అతికించి గెజిటెడ్ అధికారి సంతకం తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థుల ఎడమచేతి బొటన వేలు ముద్ర తీసుకోవాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ముఖ్యయ పర్యవేక్షకులు గదిలో సిసి కెమెరా ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రతి 24 మంది అభ్యర్థులకు 1 ఇన్విజిలేటర్ను నియమించడం జరిగిందని, ప్రతి 10 మంది ఇన్విజిలేటర్లకు ఇద్దరు అదనపు ఇన్విజిలేటర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రూప్ -4 ప్రశ్నాపత్రాలను జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ నుండి పోలీసు బందోబస్తు మధ్య సకాలంలో పరీక్ష కేంద్రాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్మాణ కోసం విధులు కేటాయింపబడిన అధికారులు పరీక్ష నియమ నిబంధనల బుక్ లెట్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని, పరీక్షను పూర్తిగా నియవిమావళికి లోబి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని పురపాలక సంఘాల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద పారశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, త్రాగునీరు ఏర్పాట్లు చేయాలని, ఆర్టిసి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో హాజరయ్యే విధంగా బస్సులు నడిపించాలని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రూప్-4 పరీక్షలను విజయవంతం చేసే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్కే-7 గనిపై జరిగిన స్వచ్ఛతా పకావ్డఆ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా జూన్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్వచ్ఛతా పక్వాడా పై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలని సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి 2గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పని చేస్తామని ప్రతిజ్ఞ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఉద్యోగులకు అవగాహన కలిగిస్తూ స్వచ్ఛందంగా గన అధికారులు, ఉద్యోగులకు ప్లాస్టిక్ రహిత చేతి సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు, గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణ అధికారి రవి శంకర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మెండె వెంకటి, అండర్ మేనేజర్ రవీందర్, వెంకట రామ్, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు సుధీర్ రెడ్డి, తోట రమేష్, ఎన్విరాన్మెంట్ అధికారి జగదీశ్వర్ రావు, సంక్షేమ అధికారి సంతన్ అధికారులు పాల్గొన్నారు.

# అజీం ప్రేంజి యూనివర్సిటీలో సీటు సాధించిన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**-ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే అడ్మిషన్స్ పొందిన ఇద్దరు విద్యార్థులు**

**-సత్ఫలితాలు ఇస్తున్న హైయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ కార్యాచరణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకమైన అజీమ్ ప్రేమ్ జీ యూని వర్సిటి)బెంగుళూర్) అండర్ గ్రాడ్యుయేషన్స్ అడ్మీషన్స్ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలేన్సీ(సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థి మల్లెపూల సాయితేజ టాప్ ర్యాంక్ సాధించాడు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలు, రాష్ట్రాల్లో ని కళాశాల నుంచి లక్షల మంది విద్యార్థులు యూనివర్సిటి అడ్మిషన్ కోసం తీవ్ర స్థాయిలో ఈ ప్రవేశ పరీక్షకు పోటిపడుతారు. రాత పరీక్షతో పాఉ ఆన్లైన్ మౌఖిక పరీక్ష నిర్వహించి విద్యార్థి శక్తి సామర్థ్యాన్ని గుర్తించి తుది ఫలితాలను ప్రకటిస్తారు. పోటీ ఉన్న అజీం ప్రేంజీ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరం సాయితేజతో పాటు ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు తాటి సాయి, అఖీలేశ్వర్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. కళాశాలలో ఐఐటి, నీట్తో పాటుగా పిల్లల అభిరుచుల మేరకు పలు ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటిల్లో సీట్లు సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్న హైయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ పనివిధానాన్ని ఆర్సీఓ ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, ఆధ్యాపకుల బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్, జెవిపి కొక్కుల రాజేశ్వర్, హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ కో ఆర్డినేటర్ అవునూరి రవి, అకడమిక్ కో ఆర్డినేటర్ నాగిని శ్రీరామ వర్మ, అధ్యాపకులు మిట్ట రమేష్, నరేష్, సుంకరి ఆర్జున్, అనుముల అనిరుద్, చందా లక్ష్మీనారాయణ, ఆకేనపల్లి రాజేష్, యండి రఫి తదితరులు పాల్గొన్నారు.




# మంచిర్యాల వార్త



## నరసింహా రావు సేవలు వెలకట్టలేనివి

నస్పూర్, ప్రభాతవార్త



ఇటీవల పదవీ విరమణ పొందిన జనరల్(కార్పొరేట్, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) నరసింహా రావు సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివి శ్రీరాంపూర్ జియం బి. సంజీవ రెడ్డి, ఎస్టీపిపి జియం డివిఎస్ సూర్యనారాయణ అన్నారు. నరసింహారావు దంపతులను బంగ్లా ఏరియాలోని ఇల్లందు క్లబ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సంస్థలో వివిధ హోదాల్లో పని చేసి సంస్థ పురోభివృద్ధికి నరసింహా రావు చేసిన కృషి ఆమోఘమని, వారి శేష జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా అన్ని విభాగాల, గనుల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా మీడియా కార్యదర్శిగా భాస్కరి రాజేశం

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సిలన ఫర్ ఇండియా (హెచ్ఆర్సిఐ) మీడియా కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి



చెందిన సీనియర్ జర్నలిస్ట్ భాస్కరి రాజేశం నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావులు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్లో జరిగిన రాష్ట్ర హెచ్ఆర్సిఐ ఆవిర్భావ సభలో నూతన కమిటీని నియమించారు. ఈ మేరకు మీడియా కార్యదర్శిగా భాస్కరి రాజేశంకు నియామకం పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర మీడియా కార్యదర్శిగా నియమించిన హెచ్ఆర్సిఐ జాతీయ, రాష్ట్ర బాధ్యులుగా కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ ఆర్సిఐ ద్వారా మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## బెల్లంపల్లి పాత మున్సిపల్ కార్యాలయంలో స్క్రాప్ వేలం పాట

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లిలో సోమవారం రోజున పాత మున్సిపల్ కార్యాలయం నందు వృధాగా ఉన్న స్క్రాప్ (ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లు) ను వేలం వేయడం జరిగింది. ఈ వేలం పాటలో నలుగురు పాల్గొనడం జరిగింది. అందులో నుండి కేజీఎన్ ట్రేడర్స్ కరీంనగర్ ఎస్.కె.జహీర్, తండ్రి ఎస్.కె. నజీర్ 2లక్షలకు వేలం పాట దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా-శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య, ఏఈ సందీప్, టిఓ ఆశ్రిత్, ఆర్ఓ బుజంగా రావు, కౌన్సిలర్లు దామెర శ్రీనివాస్ కొక్కెర చంద్ర శేఖర్, కొమ్ముల సురేష్, గోశిక రమేష్, కో అప్షన్ వాజిద్ సయ్యద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల కోసం పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి రామానికి చెందిన ఆదే అశ్విత్‌కు ఉన్నత చదువుల కోసం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయన నివాసంలో విద్యార్థికి సోమవారం రూ. 15వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అశ్విత్‌కు హైదరాబాద్ మసబ్ ట్యాంక్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో సీటు రావడంతో నిరుపేద విద్యార్థి అయిన అశ్విత్ తండ్రి లేకపోవడంతో చదువుకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఎమ్మెల్యే ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయంగా రూ. 15 వేలు ఎమ్మెల్యే అందజేశారు. భవిష్యత్‌లో ఉన్నతమైన చదువులు చదివి అమ్మనాన్నలకు మంచిపేరు తీసుకువచ్చి వారి కల సమకారం చేయాలని విద్యార్థి అశ్విత్‌కు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వోరగంటి వర ప్రసాద్, మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సామార్థ్యాల పెంపునకే పఠనోత్సవం

### మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి రాము

తిర్యాని, ప్రభాతవార్త;

విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలను పెంపోదించడం కోసం పాఠశాలల్లో పఠనోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తిర్యాని మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము పేర్కొన్నారు. సోమవారం స్థానిక జెడ్పి పాఠశాలలో ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి స్థాయికి తగిన విధంగా ధారళంగా చదవడం రావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జులై 31వరకు ప్రత్యేకంగా పఠనోత్సవం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి విద్యార్థులు ధారళంగా చదివేవిధంగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు బిగ్గరగా చదవాలన్నారు. అలా చదివినప్పుడు వారు చదవడంలో ఏవైనా లోపాలు ఉంటే తోటి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వాటిని సరిచేయవచ్చన్నారు. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలే కాకుండా గ్రంథాలయ పుస్తకాలను అలాగే కథల పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి వారు ఆసక్తిగా చదివేందుకు ప్రోత్సహించాలన్నారు. చదవడం అన్నది నిరంతర ప్రక్రియ అని విద్యార్థులు చదవడం నేర్చుకోవాలి నేర్చుకోవడంకోసం చదువుకోవాలన్నారు. చదవడం కోసం పాఠశాలల్లో ప్రత్యేకంగా ఒక పిరియడ్‌ను కేటాయించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల



తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంటివద్ద చదువుకునేల ప్రోత్సహిస్తూ వారి అభ్యాసన సామార్థ్యాల పెంపునకు వారివంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపుగూడ సర్పంచ్ మధూకర్, ఎస్ఎంసీ చైర్మెన్ లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, నగేష్, మంజూల, బేబిరాణి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో మేధోశక్తి పెంపొందించేందుకే పఠనోత్సవం

### -జిల్లా విద్యాశాఖ ఇంచార్జి అధికారి ఉదయబాబు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :







విద్యార్థుల్లో చదివే అలవాటును పెంచేందుకు, చదవడంతో నైపుణ్యాలు సాధించేందుకు పఠనోత్సవాన్ని (రీడింగ్ క్యాంపెయిన్) పాఠశాల విద్యాశాఖ ప్రారంభించందని పఠనోత్సవంతో విద్యార్థుల్లో మేధోశక్తి పెంపొందిస్తుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ ఇంచార్జి అధికారి ఉదయ బాబు అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పఠనోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ ధికారి ఉదయ్‌బాబు అకాడమిక్ మానిటరింగ్ సెక్టోరల్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత కథల పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల పఠనానైపుణ్యం పెరుగుతుందని దానితో మేధోశక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, అదే విధంగా పాఠశాలల్లో కూడా రోజుకు ఒక పీరియడ్ గ్రంథాలయానికి కేటాయించాలని తద్వారా రీడింగ్ అభిరుచి పెరుగుతుందని ఆ అభిరుచి గుణాత్మక విద్యవైపు మళ్లుతుందని అన్నారు. అకాడమిక్ మానిటరింగ్ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడిఈడు పిల్లల్లో పఠనా నైపుణ్యం పెరగడానికి లక్ష్యంగా పఠనోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ప్రారంభించిందని ఈ కార్యక్రమంలో ఈనెల 26 నుండి జూల్ 31వ తేదీ వరకు ఉంటుందని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాఉల, అకాడమిక్ పుస్తకాలే కాకుండా రోజు వచ్చే దినపత్రికలు చదవడం ద్వారా కూడా రోజు వారి పఠనా నైపుణ్యాన్ని పెంచుకోవచ్చని తద్వారా ధారాళంగా చదివే అలవాటు వస్తుందని, పుస్తకాలు చదివే తీరు మారుతుందని, ఎక్కువ పుస్తకాలు చదివే అవకాశం దొరుకుతుందని అన్నారు. పఠనోత్సవ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి ప్రదానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యూకేషన్ ఆఫీసర్లు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు సహకరించాలని వారి కి కూడా బాధ్యత ఉందని తెలిపారు. అదే విధంగా కోఆర్డినేటర్లు సమన్వయంతో సహకరిస్తారని తెలిపారు. గ్రామస్థాయిలోని ఎస్ఎంసి చైర్మన్ సర్పంచ్ వార్డు మెంబర్లు మండల పరిషత్ జిల్లా పరిషత్, రాజకీయ ప్రతినిధులు, అధికారులు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు జి. స్వర్ణ, మండల విద్యాధికారి గడ్డం బిక్షపత్తి, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, నోడల్ అధికారి జాడి దేవాజి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, ఎస్ఎంసి చైర్మన్ జాడి సంగీత , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్ , మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, సీఆర్పి మధుకర్, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆసిఫాబాద్ సీఐగా సురేష్ బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ సీఐగా జవ్వాజి సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో సీఐగా పనిచేస్తున్నా సురేష్‌ను ఆసిఫాబాద్ కు బదిలీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన రాణా ప్రతాప్‌ను ఎస్పీకి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐలు రమేష్, గంగన్న, సందాప్, రాజేశ్వర్, సిబ్బంది నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## భూ తగాదాలతో ఇద్దరు మృతి...

### ఇద్దరి పరిస్థితి విషమం

రెబ్బెన ,ప్రభాతవార్త :





కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు సోమవారం మృతిచెందారు. గత కొన్ని సంవత్స రాల నుండి ఇరువులు కుటుం బాల మధ్య తగా దాలు జరుగు తున్న ట్లు సమా చారం. ఒక వర్గానికి చెందిన వారు చేనులో పని చేస్తున్నారని తెలు సుకున్న మరో వర్గం చేను దగ్గరికి రావ డంతో ఇరువురు కత్తులు, గొడ్డల్లతో దాడి చేసుకున్నారు. దీంతో నర్సయ్య, బక్కమ్మ అక్కడిక్కడే చనిపోయారు. ఇరు వర్గాలకు చెందిన మరో ముగ్గరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ సందర్శించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి భూ తగాదాలు ఈ గొడవలకు కారణమని తెలిపారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని రెబ్బెన సీఐ నరేందర్, రెబ్బెన ఎస్ఐ భూమేష్ సందర్శించి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

## మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



మిషన్ భగీరథలో కాంట్రాక్టు మీద పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో సీఐటియూ జిల్లా అధ్యక్షుడు లోకేష్ పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను కంపెనీ యాజమాన్యం పరిష్కరికుండా నిత్యం అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. కనీస వేతనాల జీవో, పీఆర్సి వేతనాల జీవో 60ని అమలు ఏచయకుండా అతి తక్కువ వేతనాలతో కంపెనీ యాజమాన్యం వెట్టిచాకిరి చేయిం చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించి ఉత్యోగత భద్రత కల్పించాలని, కనీస వేతనాలు రూ. 26 వేలు ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుకర్, అంబాజీరావు, దేవేందర్, హరీష్, వెంకటేష్, బాలేష్, క్రాంతిదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం మొదటి లెవల్ చెకింగ్‌ను పరిశీలించిన ఈవీఎం నోడల్ ఆఫీసర్

**- అబాసాహెబ్ ఆత్మరామ్ కావాలె**

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఈవీఎం మొదటి లెవల్ చెకింగ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఈవీఎం నోడల్ ఆఫీసర్ అబాసాహెబ్ ఆత్మరామ్ కావాలే పరిశీలించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు చేస్తున్న ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. నిర్మల్ జిల్లాలోని నూతన సమీకృత కలెక్టరే సమీపంలో గల ఈవీఎం గోదాంలో జరుగుతున్న ఈవీఎం, వివిప్యాట్ల మిషన్ల మొదటి విడత చెకింగ్ పనులను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల నోడల్ అధికారి టిఎస్ఎల్ఎ-2023 ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ రాంబాబు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈవీఎం, ఎఫ్ఎల్‌సి, వెబ్‌కాస్టింగ్, ఈవీఎంలను భద్రపర్చడం, వెబ్‌కాస్టింగ్ గదులను పరిశీలించి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్లు, ఈసీఐ నిబంధనల ప్రకారం బాగున్నాయని అన్నారు. తదితర విషయాలపై ఆయన క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అలాగే పలు విషయాలను అదనపు కలెక్టర్ రాంబాబును అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎఫ్ఎల్‌సిలో పాల్గొనడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, డిటి అనిరుద్, వివిధ పార్టీల ప్రతినిధులు, జిల్లా ప్రసిడెంట్ టిడిపి కొండ రమేష్, బీఆర్ఎస్ జిల్లా సెక్రటరీ గంగ్రత్ రమేష్, కాంగ్రెస్ అంబడి రాకేష్, ఎన్ఎస్‌యుఐ సయ్యద్ మజర్, ఎంఐఎం జనరల్ సెక్రటరీ , బీజేపీ జిల్లా సెక్రటరీ శ్రావణ్‌రెడ్డి, ఎంఐఎం సిపిఎం, జిల్లా సెక్రటరీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





## ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## దరఖాస్తులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బీసీ లక్ష రూపాయల లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు దానికి సంబంధించిన దరఖాస్తులు, సంబంధిత పత్రాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ అబ్దుల్ సమద్ తెలిపారు. దరఖాస్తు సంబంధించిన పత్రాలను ఈనెల 27 నుంచి సాయంత్రం ఐదు గంటలలోపు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## నిందితులను కఠినంగా శిక్షించి ఉరి తీయాలి

**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం భీంరావు**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని ధనోర (బి) గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హతమార్చిన దుండుగులను కఠినంగా శిక్షించి ఉరి శిక్ష వేయాలని, అలాగే బాధితురాలి కుటంటు సభ్యులకు ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.25లక్షల ఆర్థిక సాయం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం భీంరావు అన్నారు. మహిళలపై ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా వారిని ఉపేక్షించకుండా ఇంకోసారి మహిళలపై ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారితో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం, మండల ఉపాధ్యక్షులు రాథోడ్ భీంరావు, చరక్, సుదీర్‌కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గిరి లహానే, మండల నాయకులు కొర్వేత రాజేందర్, ఆడే సంజులు ఉన్నారు.

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. తిర్యాణి మండలంలో మంగి గ్రామానికి చెందిన కుమ్ర ఇంటర్మీడియట్‌లో సీట్ ఇప్పించాలని, ఉట్నూర్ మండలంలోని బీర్సాయి పేట్ గ్రామానికి చెందిన సీహెచ్ జైతు ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టా మంజూరు చేయాలని, తలమడుగు మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన ఆత్రం మోతిరాం ఎడ్లజత కోసం అర్జీ కోరారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ కనకభీంరావు, ఏడీ ఎంహెచ్ఓ కుమ్ర బాలు, ఐటీడీఏ ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగభూషణ్ పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

**ముధోల్, ప్రభాతవార్త :**



తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామ రైతులు సోమవారం ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామ శివారు ప్రాంతంలో వ్యవసాయ పనులకు వెళ్లేందుకు రెండు కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎంసి డైరెక్టర్ దేవిదాస్, మాజీ సర్పంచ్ చందు, శ్రీనివాస్, బాబు, శంకర్, సాయినాథ్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి

**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని సోమవారం రోజు గురు మాధవనందా సరస్వతి స్వామి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ఆలయ మర్యాదలతో అర్చకులు, వైదిక బృంధం స్వాగతం పలికారు. దర్శనం అనంతరం భక్తులను స్వామివారు అనుగ్రహించారు.

## ప్రజావాణిలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణికి వచ్చి ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించడం జరుగుతుందని, అధికారులు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇందులో మొత్తం 38 దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో లోకేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేసిన ఘనత సీఎం కేసీఆర్

**కడెం, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొండుకూర్ ఎస్కే ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దళితబంధు ఇస్తాం అంటూ ఒకపక్క దళితులనుమోసం చేయగా గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు ఇచ్చి గిరిజనులందరికీ గిరిజనబంధు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి నెలలు గడుస్తున్నా నేటికి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతసంవత్సరం కడెం ప్రాజెక్టు వరదలకు దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వక రైతుల ఉసురు పోసుకున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలుచేసిన పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. ఓటుతో బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ జడ్పిటిసి చారులత రాథోడ్, రాష్ట్ర నాయకులు భరత్ చౌహాన్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన నిర్మల్ రూరల్ సిఐ

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ సోమవారం రోజున సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి తగు సూచనలు తెలియజేశారు. నిరంతరం చేపడుతున్న పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ , రోడ్డు ప్రమాద హెచ్చరిక బోర్డులు, శ్రీ మహాపుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ దేవాలయానికి భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఏర్పాటుచేయడంలో ప్రత్యేక శైలి వ్యవహరించిన ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, పోలీసు సిబ్బందికి అభినందించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి....

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :** జిల్లాలో ఈనెల 30వ తేదీన రాష్ట్ర



ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో విజయవంతం చేసే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా సమీకృత జిల్లా వాఖ కార్యాలయ భవన సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవం, కుమ్రం భీం, కోట్నాక భీమ్‌రావుల విగ్రహాల ఆవిష్కరణ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ఉన్నందున శాఖల అధికారులు సమన్వయంతో పర్యటన విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ , వాహనాలను సిద్ధంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు ప్రవేశ పాసులు తీసుకుని జిల్లా అధికారులకు కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. త్రాగునీరు సిద్ధంగా ఉండాలని, ప్రముఖులకు స్వాతలం పనికే అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రముఖులకు కేటాయించిన గదులతో అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఉన్నతాధికారులు రానున్నందున అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు రానున్నందున అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్లను చేపట్టాలని, ఎస్పిఎంలో విశ్రాంత గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోడు పట్టాల పంపిణి కార్యక్రమం ప్రారంభిస్తారని, జిల్లాలో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల వారిగా ఆరుగురు చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మీడియా పాసులు, ప్రోటోకాల్, ఆహ్వాన పత్రికల పంపిణి కార్యక్రమాలను నిర్వమించాలని, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పూలాలంకరణ ఏర్పాట్లపై ఉద్యానవ శాఖ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ భవనాన్ని పూలతో, విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వాహన శ్రేణి, ఇతర వాహనాలు ఏర్పాట్లపై అధికారులు ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సికిల్ సెల్ నియంత్రణ ప్రత్యేక చర్యలు

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

జిల్లాలో సికిల్ సెల్ నియంత్రణ పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జి.సుబ్బారాయుడుతో కలిసి సికిల్ నిర్వహణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సికిల్ సెల్(రక్తహీనత) సంబంధిత పరీక్షలను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలోని కాసిపేట, మందమర్రి, దండేపల్లి, తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 0 నుండి 40 సంవత్సరాల వయస్సు గల 18 వేల 436 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, మొదటి విడతలు గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని 4వేల 396 మంది బడి పిల్లలకు ఈ నెల 27వ తేదీన పరీక్షలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. సికిల్ సెల్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాకు 3వేల 200 కిట్లు వచ్చాయని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధలో మూడు బృందాలను ఏర్పాటు చేసి సోమవారం, మంగళవారం, గురువారం, శుక్రవారంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలో 45 ప్రాథమిక పాఠశాలలు, 5 ప్రాథమికొన్నత పాఠశాలలు, 16 ఉన్నత పాఠశాలలు, 1హైస్కూల్‌లలో పీరక్షలు నిర్వహించడం జరుగుతుందని రోజుకు 50



మందికి పరీక్షలు చేసి సంబంధిత ఫలితాలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని,పరీక్షల సంబంధిత ఐఈసి మెటీరియల్ అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపవైద్యాధికారి డా.ఫయాజ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## .కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సర్క్యులర్ జారీ చేయడం సరికాదు

**నస్పూర్, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం సరికాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు బాజీ సైదా, వీరభద్రయ్యలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులు గనులపై జరుపుకునే విందులను రద్దు చేయాలని ఇటీవల యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని వెంటనే రద్దు చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలనే ఉద్దేశ్యంతో ఎన్నో ఏండ్ల నుంచి గనులపై కార్మికులు మైసమ్మను చేసుకుని విందులు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని, రిటైర్డ్ అయితే గనులపై విందు ఏర్పాటు చేసుకుంటారని అన్నారు. ఆనవాయితీగా వస్తున్న వాటిని వద్దని జారీ సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.

## సమస్యలను పరిష్కరించండి

**మంథని - ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశ్రాంత ఉద్యోగులు తాహసీల్దార్ గిరి కి వినపత్రం అందించారు.

## గోండు గూడ గ్రామస్థులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

**నస్పూర్, ప్రభాతవార్త**



జన్నారం మండలం గోండు గూడ గ్రామస్థులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు ట్రైనీ కలెక్టర్ గౌతమికి వినతి పత్రం ఇచ్చారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ గోండు గూడ గ్రామస్థులు 1982లో ఆనాటి ప్రభుత్వం 35 కుటుంబాలకు 2-20 ఎకరాల్లో నివాస స్థలాలు అధికారికంగా కేటాయించిందని ఆనాటి నుండి ఇప్పటి వరకు ఆ కుటుంబాలు అక్కడే నివాసం ఉంటున్నప్పటికి, వారికి ఇండ్ల పట్టాలు లేవని, వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని గ్రామస్థులు, జన్నారం మండలం సిపిఐ నాయకులు అబ్దుల్లా, తొడసం జంగు పటేల్‌లతో కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు.

## ఆనందోత్సవాలతో ఆషాడమాస గోరింటాకు వేడుకలు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం శ్రీకృష్ణ కాలనీ వార్డు ఇంచార్జి బిల్ల శ్రీలత, మహిళా ఇంచార్జి కళ్యాణం ప్రేమలత ఆధ్వర్యంలో పద్మశాలీ ఆడపడుచుల ఆషాడమాస గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్ -నాగరాణి దంపతులు, బిల్ల వనస, కన్నెపెల్లి జ్యతి, కన్కెపెల్లి సృజన, జొర్రిగల లక్ష్మి, శ్రీలకంటి రాణి, బొద్దున కమల, బొద్దున సుజాత, నీలి ప్రసన్న కొప్పుల పద్మ, పర్శ వజ్రమ్మ, బైరి వాణి, కొక్కుల ఉమ, వాసాల మీనాక్షి, వేముల సరోజ, పద్మశాలీ సోదరీ మణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆందతోత్సవాలతో గోరింటాకు వేడుకులు జరుపుకున్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కాగజ్‌నగర్ యూనిట్ విశ్రాంత ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రావల్సిన రెండు డీఏ బకాయిలను విడుదల చేయాలని, ఈహెచ్ఎస్ అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అనుమతించాలని, కొత్త పీఆర్‌సి కమిటిని వెంటనే నియమించాలని, రిటైర్డ్ పొందిన వారి ఉద్యోగులందరికి రావల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని , మరణించిన విశ్రాంత ఉద్యోగుల దహన సంస్కార ఖర్చులను చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిప్రతంలో కోరినట్లు వారు తెలిపారు. అదే విధంగా 15 రోజుల్లోగా ఉత్తర్వులు వెలువడనిచో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు బి. నర్సయ్య, కార్యదర్శి యం. శివప్రసాద్, షేక్ మహబూబ్, ఎం.సుభాష్, మురళీధర్‌రావు, రామయ్య, రాజయ్య, అల్లి రాజయ్య, కె. సర్సయ్య, పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :**



ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలను జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా ఎస్పి సురేషకుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి, శాసన మండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసనసబ్యులు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అయినందున కార్యక్రమం సంబంధిత ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రక్షణ, భోజన, వసతి, ట్రాఫిక్, త్రాగునీరు, తదితర పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్ని శాఖలో అధికారులు సమన్వయంతో పర్యటనను విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాస్త వర్షానికే బస్టాండ్ అంతా నీళ్లమయం

**- రోడ్డు లేక పోవడమే ప్రధాన కారణం**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియా మొత్తం సోమవారం కురిసిన కాస్త వర్షానికి నీళ్లమయం అయిపోంది. ప్రయాణికులకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రం కావడంతో పలు గిరిజన ప్రాంతాల నుంచి పలు గ్రామాల నుంచి ప్రజలందరూ మండలానికి ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయానికి వస్తూ పోతూ ఉంటారు. కానీ బస్టాండ్ లేక పోయి ఇక్కడ అదొకటైతే మరొకటి బస్టాండ్ ఏరియా నుంచి తలమడుగు గ్రామం బయటపడేంత వరకు సరైన రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడం మొత్తం గుంతలు గుంతలుగా మారడంతో గ్రామంలో రైతులు కూడా ఎడ్ల బండి కసులాలపై వెళ్తే ఎక్కడ పడతామనే భయం భయంతో వెళ్తున్నారు. ఇప్పటికే చాలాసార్లు బస్టాండ్ ఏరియాలో రోడ్లు లేక ఇలాంటి చిన్న చిన్న వర్షాలకే స్లిప్ అయిపోయి పడి చిన్న చిన్న గాయాల పాలు కూడా అయిన రోజులు ఉన్నాయి. బస్టాండ్ నుంచి కొన్ని మీటర్ల వరకు రోడ్డు సాంక్షన్ అయి ఏడాది గడుస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై పలు



అనుమానాలు దారితీస్తున్నాయి. గత ఆరు నెలల కిందట అధికారులను అడిగితే రోడ్డు మొత్తం అయ్యింది. కాంట్రాక్టర్ వేయడమే ఉంది. త్వరలో వేస్తారు అని అధికారులు చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఆరు ఏడు నెలలు గడుస్తున్న రోడ్డు మాత్రం పడడం లేదు. ఇందులో అధికారుల నిర్లక్ష్యమో కనబడుతుందని పలువురు వాపోతున్నారు. మండల కేంద్రంలోని ఇలా రోడ్డు లేకపోతే చిన్న చిన్న గ్రామాలలో ఇంకేలా ఉంటుందో పరిస్థితి అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు కూడా ఉన్నాయి. రోడ్డుని త్వరగా వేయించి దాని పక్కన నాలి లాంటిది ఏదైనా కట్టించే ఇలా నీళ్లు అగకుండా ఏదైనా చొరవ తీసుకొని ముఖ్యంగా త్వరలోనైతే రోడ్డు వేసి ప్రనులు ప్రారంభించాలని మండల వాసులు కోరుతున్నారు.

**పేరుకే మండల కేంద్రం...**

**-రవికాంత్ యాదవ్, మీసేవ ఆపరేటర్, తలమడుగు**

పేరుకే తలమడుగు మండల కేంద్రం. మండల కేంద్రంలో సరైన బస్టాండ్ లేక పోవడం, అందులో సరైన రోడ్డు లేక పోవడం భలే విచిత్రంగా ఉందని, చిన్నపాటి వర్షానికి బస్టాండ్ అంతా రోడ్డు లేక గుంతలు గుంతలుగా మారడంతో నీళ్లు ఆ ప్రాంతంలో అగి ప్రయా ణికులకు ముఖ్యంగా టూ వీలర్ల కైతే గుంతలు ఎక్కడ ఉన్నాయి. ఎంత ఉన్నా యని కూడా కనబ డకుండా మారుతున్నాయి. చాలా మంది స్కిడ్ అయి పడ్డ రోజులు కూడా ఉన్నాయి. బస్టాండ్ కూడా సరిగ్గా లేక చెట్ల కింద ప్రయా ణికులు ఉంటారు. ఎక్కువ ఎండలు కొట్టిన ఎక్కువ వర్షాలు పడ్డా మా మీ సేవ కేంద్రాలతో లేకపోతే ఇతర కిరాణా షాపుల్లోనూ ప్రయాణికులు తలదాచుకుంటారు.



# సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యురాలు కుస్రం నీలాదేవి**

**- బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

**నేరడిగొండ,ప్రభాతవార్త:**
ఇంద్రవెల్లి మండలంలోని ధన్నోర (బి) గ్రామ సమీపంలో ఇటీవల సామూహిక అత్యాచారానికి గురై మృతి చెందిన గిరిజన మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యురాలు కుస్రం నీలాదేవి అన్నారు. ఒక అమాయక ఆదివాసీ గిరిజన మహిళలపై లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. సోమవారం నేరడిగొండ మండలంలోని చించోలి(బి) గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఆదివాసీ అమాయక ఆదివాసీ గిరిజన మహిళ పట్ల కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడడం హేయమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ఆదివాసీ మహిళను సామూ హికంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించే వరకు తాను విశ్రమించబోనన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి అన్ని విధాల ఆదుకు నేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అత్యాచారానికి గురై బలైన మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆమె పేర్కన్నారు. నిందితులను కఠిన శిక్ష పడే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. జిల్లా అధికార



యంత్రాంగం నుంచి ఆందించే సహాయ సహకారాలను, కుటుంబ సభ్యులకు అందే విధంగా కలెక్టర్, ఎస్పీలతో చర్చించి తగు న్యాయం చేస్తానన్నారు. కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంరం జంగు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుంజల భాస్కర్‌రెడ్డి, బజార్‌హత్నూర్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, కుంరం శంబు, సర్పంచ్ శంబుగూడ, పెందూర్ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

# బోథ్ ఎమ్మెల్యే బాపురావును పరామర్శించిన మంత్రి అల్లోల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



ఇటీవల నేరడిగొండ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన భోత్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సోమవారం రోజు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. ఆదిలాబాద్‌లోని బాపురావు నివాసంలో మంత్రి ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను, యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకో వాలని, ధైర్యంగా ఉండాలని మంత్రి ఎమ్మెల్యేతో అన్నారు.



# మంత్రికి స్వాగతం పలికిన ఉట్నూర్ మండల నాయకులు

**ఉట్నూర్, ప్రభాతవార్త:**
సోమవారం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ మంత్రి గొడం నగేష్, మార్గమధ్యలో ఉట్నూర్ ఎక్స్ రోడ్‌న వద్ద జాదవ్ శ్రీరామ్‌నాయక్ నివాసానికి మంత్రి రావడంతో మంత్రికి పూల బొకే అందించి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈసందర్భంగా మంత్రికి విన్నవిస్తూ ఏజెన్సీలో ఉన్న నాన్ ట్రైబల్ పోడు భూముల గురించి మాట్లాడడంతో మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ట్రైబల్‌కు ఇచ్చినట్లు పట్టాలు ఇవ్వలేము కానీ ప్రతి ఒక్కరి భూములకు రక్షణ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్, ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ పాల్గొన్నారు.



# చింతలమాదరలో లేగదూడపై చిరుత దాడి

**తిర్యాని,ప్రభాతవార్త:**



తిర్యాని మండలంలోని చింతలమాదర అటవీప్రాంతంలో ఆదివారం మందగూడ గ్రామానికి చెందిన నైతం లక్ష్మణ్‌కు చెందిన లేగదూడపై చిరుతపులి దాడి చేసింది.దాడిలో తీవ్రంగా గాయపడిన లేగదూడ సోమవారం మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న గిన్నేధరి అటవీశాఖ అధికారులు సంఘటన జరిగిన ప్రదేశాన్ని సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గిన్నేధరి అటవిశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘటన జరిగిన అటవీప్రాంతంలో పరిశీలించగా తమకు చిరుతపులికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్ళు ఏమి లభించలేదన్నారు.ప్రజలు ఎవరూ సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రేంజర్ వెంట సెక్షన్ అధికారి సూర్యరావు,బీట్ అధికారి అవినాష్, తదితరులు ఉన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. తిర్యాణి మండలంలో మంగి గ్రామానికి చెందిన కుమ్ర ఇంటర్మీడియట్‌లో సీట్ ఇప్పించాలని, ఉట్నూర్ మండలంలోని బీర్సాయి పేట్ గ్రామానికి చెందిన సీహెచ్ జైతు ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టా మంజూరు చేయాలని, తలమడుగు మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన ఆత్రం మోతిరాం ఎడ్లజత కోసం అర్జీ కోరారు.ఈ ప్రజావాణిలో ఏపీఓ కనకభీంరావు, ఏడీ ఎంహెచ్ఓ కుమ్ర బాలు, ఐటీడీఏ ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగభూషణ్ పాల్గొన్నారు.

# దరఖాస్తులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని బీసీ లక్ష రూపాయల లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దానికి సంబంధించిన దరఖాస్తులు, సంబంధిత పత్రాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ అబ్దుల్ సమద్ తెలిపారు. దరఖాస్తు సంబంధించిన పత్రాలను ఈనెల 27 నుంచి సాయంత్రం ఐదు గంటలలోపు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

# రక్తదాన శిబిరంను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**
ఆసిఫాబాద్ ఆర్టీసి డిపో ఆవరణలో ఈనెల 27న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం నుండి నిర్వహించే ఈ శిబిరానికి రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దాతలు పేరు నమోదు చేసుకోవాలనికి చరవాణి 7382841679, 7780219162 నెంబర్లను సంప్రదించగలరని అన్నారు.